15-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి మీకు సత్యమైన స్వతంత్రతను ఇచ్చేందుకు, యమదూతల శిక్షల నుండి ముక్తులుగా చేసేందుకు, రావణుడి పరతంత్రత నుండి విడిపించేందుకు వచ్చారు"

ప్రశ్న:- తండ్రి అర్థం చేయించటములో మరియు పిల్లలైన మీరు అర్థం చేయించటములో ముఖ్యమైన తేడా ఏమిటి?

జవాబు:- తండ్రి అర్థం చేయించేటప్పుడు 'మధురమైన పిల్లలూ' అని అంటూ అర్థం చేయిస్తారు, తద్వారా తండ్రి చెప్పే విషయము యొక్క బాణం తగులుతుంది. పిల్లలైన మీరు పరస్పరం సోదరులకు అర్థం చేయిస్తారు, మీరు 'మధురమైన పిల్లలూ' అని అనలేరు. తండ్రి పెద్దవారు కావున వారి మాట యొక్క ప్రభావం పడుతుంది. వారు పిల్లలకు రియలైజ్ చేయిస్తారు - పిల్లలూ, మీకు సిగ్గుగా అనిపించడం లేదా, మీరు పతితులుగా అయిపోయారు, ఇప్పుడిక పావనులుగా అవ్వండి.

ఓం శాంతి. అనంతమైన ఆత్మిక తండ్రి అనంతమైన ఆత్మిక పిల్లలకు కూర్చొని అర్థం చేయిస్తారు, ఇప్పుడు దీని గురించి అనంతమైన తండ్రికి మరియు అనంతమైన పిల్లలకే తెలుసు. ఇంకెవరికీ అనంతమైన తండ్రి గురించి తెలియదు, అలాగే తమను తాము అనంతమైన పిల్లలుగానూ భావించరు. బ్రహ్మాముఖవంశావళి అయినవారికే ఇది తెలుసు మరియు అంగీకరిస్తారు. ఇంకెవరూ దీనిని అంగీకరించరు కూడా. బ్రహ్మా కూడా తప్పకుండా కావాలి, వారిని ఆది దేవ్ అని అంటారు, వారిలోకి తండ్రి ప్రవేశించడం జరుగుతుంది. తండ్రి వచ్చి ఏమి చేస్తారు? పావనంగా అవ్వాలి అని చెప్తారు. స్వయాన్ని ఆత్మగా నిశ్చయం చేసుకోండి అని తండ్రి శ్రీమతము ఉంది. పిల్లలకు ఆత్మ పరిచయాన్ని కూడా ఇచ్చారు. ఆత్మ భృకుటి మధ్యలో నివసిస్తుంది. ఆత్మ అవినాశీ అని, ఈ వినాశీ శరీరము ఆత్మ యొక్క సింహాసనము అని బాబా అర్థం చేయించారు. ఆత్మలమైన మనమందరమూ పరస్పరం సోదరులమని, ఒక్క తండ్రి పిల్లలమని ఈ విషయాలు మీకు తెలుసు. ఈశ్వరుడిని సర్వవ్యాపి అని అనడం పొరపాటు. ప్రతి ఒక్కరిలోనూ 5 వికారాలు ప్రవేశించి ఉన్నాయి అని మీరు మంచి రీతిలో అర్థం చేయిస్తారు, అప్పుడు చాలా మంది - వీరు నిజమే చెప్తున్నారు, మనం పరస్పరం సోదరులమైతే తప్పకుండా తండ్రి నుండి వారసత్వం లభించాలి అని భావిస్తారు. కానీ ఇక్కడి నుండి బయటకు వెళ్ళగానే మాయా తుఫానులలోకి వెళ్ళిపోతారు. ఎవరో అరుదుగా నిలుస్తారు. అన్నిచోట్లా ఈ పరిస్థితి ఉంటుంది. ఎవరైనా కాస్త బాగా అర్థం చేసుకుంటే, ఇంకా ఎక్కువగా అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పుడు మీరు అందరికీ అర్థం చేయించవచ్చు. ఒకవేళ ఎవరైనా ఎక్కువగా అటెన్షన్ పెట్టకపోతే, వీరు పాత భక్తులు కారు అని అంటారు. ఈ విషయాలనైతే అర్థం చేసుకునేవారే అర్థం చేసుకుంటారు. ఎవరైనా అర్థం చేసుకోకపోతే, వారు అర్థం చేయించలేరు కూడా. మీ వద్ద కూడా నంబరువారుగా ఉన్నారు, ఎవరైనా మంచి వ్యక్తి ఉంటే వారికి అర్థం చేయించేందుకు కూడా అటువంటి మంచివారిని పంపించడం జరుగుతుంది, తద్వారా ఎంతో కొంత అర్థం చేసుకోవచ్చు. పెద్ద వ్యక్తులు అంత త్వరగా అర్థం చేసుకోరు అనైతే తెలుసు. అయితే - వీరి వివరణ చాలా బాగుంది, వీరు తండ్రి యొక్క పూర్తి పరిచయాన్ని ఇస్తున్నారు అని తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు కానీ స్వయానికి తీరిక ఎక్కడ ఉంది. అనంతమైన తండ్రిని స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి అని మీరు అంటారు.

తండ్రి డైరెక్టుగా ఆత్మలైన మనతో మాట్లాడుతారని ఇప్పుడు మీరు భావిస్తారు. డైరెక్టుగా వినడం ద్వారా బాణం బాగా తగులుతుంది. వారు బి.కే.ల ద్వారా వింటారు. ఇక్కడ పరమపిత పరమాత్మ బ్రహ్మా ద్వారా డైరెక్టుగా అర్థం చేయిస్తున్నారు - ఓ పిల్లలూ, మీరు తండ్రి మాట వినడం లేదు. మీరందరూ అయితే ఎవరితోనూ ఈ విధంగా అనలేరు కదా. అక్కడైతే తండ్రి లేరు. ఇక్కడ తండ్రి కూర్చుని ఉన్నారు, తండ్రి మాట్లాడుతారు. పిల్లలూ, మీరు తండ్రి మాట కూడా వినరా! అజ్ఞాన కాలంలో కూడా తండ్రి అర్థం చేయించినదానికి మరియు సోదరులు అర్థం చేయించినదానికి తేడా ఉంటుంది. ఎంతైతే తండ్రి అర్థం చేయించినదానికి ప్రభావం పడుతుందో, అంతగా సోదరుడు అర్థం చేయించినదాని యొక్క ప్రభావం పడదు. తండ్రి ఎంతైనా పెద్దవారు కదా, కావున భయం ఉంటుంది. మీకు కూడా తండ్రి అర్థం చేయిస్తారు - తండ్రినైన నన్ను స్మృతి చేయండి. మీకు సిగ్గుగా అనిపించడం లేదా, మీరు ఘడియ-ఘడియ నన్ను మర్చిపోతున్నారు. తండ్రి డైరెక్టుగా చెప్తారు కావున దాని ప్రభావం త్వరగా పడుతుంది. అరే, తండ్రి మాట మీరు వినరా. అనంతమైన తండ్రి అంటారు - ఈ జన్మలో నిర్వికారులుగా అయినట్లయితే 21 జన్మలు నిర్వికారులుగా అయి పవిత్ర ప్రపంచానికి యజమానులుగా అవుతారు. ఈ మాట వినడం లేదు. తండ్రి చెప్పే మాట యొక్క బాణం గట్టిగా

తగులుతుంది. తేడా అయితే ఉంటుంది. అలాగని ఎల్లప్పుడూ కొత్త-కొత్తవారిని బాబా కలుస్తూ ఉంటారని కాదు. వాళ్ళు వ్యతిరేకమైన ప్రశ్నలు అడుగుతారు. వారి బుద్ధిలో కూర్చోదు ఎందుకంటే ఇది పూర్తిగా కొత్త విషయము. గీతలో శ్రీకృష్ణుని పేరును వ్రాసేసారు. అదైతే సాధ్యం కాదు. ఇప్పుడు డ్రామానుసారంగా మీ బుద్ధిలో కూర్చుంది. మేము బాబా వద్దకు వెళ్ళాలి, డైరెక్టుగా మురళీని వినాలి అని పిల్లలైన మీరు పరుగులు తీస్తారు. అక్కడైతే సోదరుల ద్వారా వినేవారము, ఇప్పుడు బాబా నుండి వినాలి అని అనుకుంటారు. తండ్రి మాట్లాడినదాని యొక్క ప్రభావం ఉంటుంది. వారు పిల్లలూ-పిల్లలూ అంటూ మాట్లాడుతారు. పిల్లలూ, మీకు సిగ్గుగా అనిపించడం లేదా! తండ్రిని స్మృతి చేయరా! తండ్రి పట్ల మీకు ప్రేమ లేదా! ఎంత స్మృతి చేస్తున్నారు? బాబా, ఒక గంట అని అంటారు. అరే, నిరంతరం స్మృతి చేస్తే మీ పాపాలు కట్ అవుతాయి. జన్మజన్మాంతరాల పాపాల భారం తలపై ఉంది. తండ్రి సమ్ముఖముగా అర్థం చేయిస్తారు - మీరు తండ్రిని ఎంతగా నిందించారు. మీపైనైతే కేసు నడవాలి. వార్తాపత్రికల్లో ఎవరి గురించైనా నిందించినట్లు వ్రాస్తే, వారిపై కేసు వేస్తారు కదా. మీరు ఏమేమి చేసేవారో ఇప్పుడు తండ్రి గుర్తు చేయిస్తున్నారు. డ్రామానుసారంగా రావణుడి సాంగత్యంలో ఇది జరిగింది అని తండ్రి అర్థం చేయిస్తారు. ఇప్పుడు భక్తి మార్గమంతా పూర్తి అయ్యింది, అది గడిచిపోయింది, మధ్యలో ఆపు చేసేవారైతే ఎవరూ ఉండరు. రోజురోజుకూ దిగుతూ-దిగుతూ తమోప్రధాన బుద్ధి కలవారిగా, వివేకహీనులుగా అయిపోతారు. ఎవరినైతే పూజిస్తారో, వారిని రాయి-రప్పల్లో ఉన్నారని అనేస్తారు. దీనినే అనంతమైన బుద్ధిహీనత అని అంటారు. ఇది అనంతమైన పిల్లల యొక్క అనంతమైన బుద్ధిహీనత. ఒకవైపు శివబాబాను పూజిస్తారు, ఇంకొకవైపు ఆ తండ్రినే సర్వవ్యాపి అని అంటారు. ఎంత బుద్ధిహీనులుగా అయిపోయారంటే తండ్రినే నిందించాము అని ఇప్పుడు మీకు స్మృతి కలిగింది. ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు కావున ఇప్పుడు నిరుపేదల నుండి రాకుమారులుగా అయ్యేందుకు పురుషార్థం చేస్తున్నారు. శ్రీకృష్ణుడు సత్యయుగం యొక్క రాకుమారుడు, వారికి 16108 మంది రాణులు ఉండేవారని, పిల్లలు ఉండేవారని అంటారు! ఇప్పుడు మీకైతే సిగ్గుగా అనిపిస్తుంది. ఎవరైనా పాపం చేస్తే, భగవంతుని ఎదురుగా వెళ్ళి - ఓ భగవంతుడా, పెద్ద పొరపాటు జరిగింది, దయ చూపించండి, క్షమించండి అని చెవులు పట్టుకుని అంటారు. మీరు ఎంత పెద్ద పొరపాటు చేసారు. తండ్రి అర్థం చేయిస్తారు - డ్రామాలో ఇలా ఉంది. మీరు ఎప్పుడైతే ఇలా అవుతారో, అప్పుడే నేను వస్తాను.

ఇప్పుడు తండ్రి అంటారు - మీరు అన్ని ధర్మాల వారి యొక్క కళ్యాణము చేయాలి. తండ్రి, ఎవరైతే సర్వుల సద్గతిని చేస్తారో, వారిని అన్ని ధర్మాలవారు సర్వవ్యాపి అని అనేస్తారు. ఇది ఎక్కడి నుండి నేర్చుకున్నారు. భగవానువాచ, నేను సర్వవ్యాపిని కాను. మీ కారణంగా ఇతరుల పరిస్థితి కూడా ఇలా అయిపోయింది. ఓ పతిత పావనా... అని పిలుస్తారు కానీ అర్థం చేసుకోరు. మనం మొట్టమొదట ఇంటి నుండి వచ్చినప్పుడు పతితులుగా ఏమైనా ఉండేవారమా? దేహాభిమానులుగా అయిన కారణంగా పతితులుగా అయ్యాము. ఏ ధర్మం వారు వచ్చినా, వారిని అడగాలి - పరమపిత పరమాత్మ యొక్క పరిచయం మీకు ఉందా, వారు ఎవరు? ఎక్కడ నివసిస్తారు? అని. అయితే పైన ఉన్నారని అంటారు లేకపోతే సర్వవ్యాపి అని అంటారు. తండ్రి అంటారు - మీ వలన మొత్తం ప్రపంచమంతా నష్టంలోకి వచ్చేసింది. నిమిత్తం మీరు అయ్యారు. అందరికీ అర్థం చేయించాల్సి ఉంటుంది. డ్రామానుసారంగానే జరుగుతుంది కానీ మీరు పతితులుగానైతే అయిపోయారు కదా. అందరూ పాపాత్ములే. ఇప్పుడు పుణ్యాత్ములుగా అయ్యేందుకు పిలుస్తారు. అన్ని ధర్మాలవారు ముక్తిధామంలోకి, ఇంటికి వెళ్ళాలి. అక్కడ పవిత్రంగా ఉంటారు. ఇది కూడా డ్రామాగా రచించబడి ఉంది, దీనిని తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. ఈ జ్ఞానం అన్ని ధర్మాల వారి కోసము ఉంది. బాబా వద్దకు సమాచారం వచ్చింది, ఒక ఆచార్యులు ఇలా అన్నారు - మీ అందరి ఆత్మలో పరమాత్మ ఉన్నట్లుగా భావిస్తూ నమస్కరిస్తాను అని. మరి ఇంతమందీ పరమాత్మలా ఏమిటి? ఏమీ తెలివి లేదు. ఎవరైతే భక్తిని ఎక్కువగా చేయలేదో, వారు నిలవరు. సెంటర్లలో కూడా కొందరు కొంత సమయం, కొందరు కొంత సమయం నిలుస్తారు. తద్వారా, వారు భక్తి తక్కువగా చేసారని, అందుకే నిలవడం లేదు అని అర్థం చేసుకోవాలి. అయినా ఎక్కడికి వెళ్తారు. వేరే దుకాణమైతే ఏదీ లేదు. మనుష్యులు త్వరగా అర్థం చేసుకోగలిగేలా ఏ యుక్తిని రచించాలి. ఇప్పుడు అందరికీ సందేశాన్ని ఇవ్వాలి. తండ్రిని స్మృతి చేయండి అని చెప్పాలి. మీరే పూర్తిగా స్మృతి చేయలేకపోతే మీ బాణం ఎలా తగులుతుంది, అందుకే బాబా - చార్టు పెట్టండి అని అంటారు. ముఖ్యమైన విషయమే పావనంగా అవ్వడము. ఎంతగా పావనంగా అయితే, అంతగా జ్ఞానం ధారణ అవుతుంది. సంతోషము కూడా కలుగుతుంది. మేము అందరినీ ఉద్ధరించాలి అని పిల్లలకైతే ఎంతో సంతోషము ఉండాలి. తండ్రే వచ్చి సద్గతిని ఇస్తారు. తండ్రికైతే దుఃఖము మరియు సుఖము యొక్క విషయమే ఉండదు. డ్రామా ఈ విధంగా తయారై ఉంది. మీకైతే ఎటువంటి దుఃఖమూ ఉండకూడదు. తండ్రి లభించారు, ఇంకేమి కావాలి, కేవలం తండ్రి మతంపై నడవాలి. ఈ వివరణ కూడా ఇప్పుడే లభిస్తుంది, సత్యయుగములో లభించదు. అక్కడైతే జ్ఞానం యొక్క విషయమే ఉండదు. ఇక్కడ మీకు అనంతమైన తండ్రి లభించారు కావున మీకు స్వర్గం కన్నా ఎక్కువ సంతోషము

ఉండాలి.

తండ్రి అంటారు - మీరు విదేశాలకు కూడా వెళ్ళి ఇది అర్థం చేయించాలి. అన్ని ధర్మాల వారిపై మీకు దయ కలుగుతుంది. ఓ భగవంతుడా, దయ చూపించండి, కృప చూపించండి, దుఃఖము నుండి విముక్తులుగా చేయండి అని అందరూ అంటారు. కానీ ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి అనేక రకాల యుక్తులను తెలియజేస్తారు. మీరు రావణుడి జైలులో పడి ఉన్నారని అందరికీ తెలియజేయాలి. స్వతంత్రత లభించాలి అని అంటారు, కానీ వాస్తవానికి స్వతంత్రత అని దేనిని అనడం జరుగుతుందో ఎవ్వరికీ తెలియదు. రావణుడి జైలులోనైతే అందరూ చిక్కుకుని ఉన్నారు. ఇప్పుడు సత్యమైన స్వతంత్రతను ఇచ్చేందుకు తండ్రి వచ్చారు. అయినా కానీ రావణుడి జైలులో పరతంత్రులుగా అయి పాపాలు చేస్తూ ఉంటారు. సత్యమైన స్వతంత్రత ఏమిటి? ఇది మనుష్యులకు తెలియజేయాలి. ఇక్కడ రావణ రాజ్యంలో స్వతంత్రత లేదు అని మీరు వార్తాపత్రికల్లో కూడా వేయవచ్చు. చాలా క్లుప్తంగా వ్రాయాలి. ఎక్కువగా మాట్లాడితే ఎవరూ అర్థం చేసుకోలేరు. మీకు స్వతంత్రత ఎక్కడ ఉంది, మీరు రావణుడి జైలులో పడి ఉన్నారు అని చెప్పండి. విదేశాలలో మీ శబ్దం వ్యాపిస్తే, అప్పుడు ఇక్కడ వెంటనే అర్థం చేసుకుంటారు. ఒకరిపై ఒకరు ఆక్రమణలు చేస్తూ ఉంటారు. మరి ఇది స్వతంత్రత అయినట్లా? స్వతంత్రతనైతే మీకు తండ్రి ఇస్తున్నారు. రావణుడి జైలు నుండి స్వతంత్రులుగా చేస్తున్నారు. అక్కడ మనం చాలా స్వతంత్రులుగా, గొప్ప షావుకార్లుగా ఉంటామని మీకు తెలుసు. ఎవ్వరి దృష్టి పడదు. చివరిలో ఎప్పుడైతే బలహీనంగా అయ్యారో, అప్పుడు మీ ధనముపై అందరి దృష్టి పడింది. మహమ్మద్ గజనవీ వచ్చి మందిరాన్ని దోచుకునేటప్పటికి మీ స్వతంత్రత సమాప్తమైపోయింది. రావణ రాజ్యంలో పరతంత్రులుగా అయిపోయారు. ఇప్పుడు మీరు పురుషోత్తమ సంగమయుగములో ఉన్నారు. ఇప్పుడు సత్యమైన స్వతంత్రతను పొందుతున్నారు. వారైతే స్వతంత్రత అంటే ఏమిటో అర్థమే చేసుకోరు. కావున ఈ విషయాన్ని కూడా యుక్తిగా అర్థం చేయించాలి. ఎవరైతే కల్పక్రితం స్వతంత్రతను పొందారో, వారే అంగీకరిస్తారు. మీరు అర్థం చేయిస్తే, బుద్ధిహీనుల వలె ఎంతగా వాదిస్తారు. సమయాన్ని వృధా చేస్తారు కావున వారితో మాట్లాడాలని మనసుకు అనిపించదు.

తండ్రి వచ్చి స్వతంత్రతను ఇస్తారు. రావణుడి పరతంత్రతలో దుఃఖము ఎంతగానో ఉంది. అపారమైన దుఃఖము ఉంది. తండ్రి రాజ్యంలో మనం ఎంత స్వతంత్రులుగా ఉంటాము. ఎప్పుడైతే మనం పవిత్ర దేవతలుగా అవుతామో, అప్పుడు రావణ రాజ్యం నుండి విముక్తులవుతాము, దానిని స్వతంత్రత అంటారు. సత్యమైన స్వతంత్రతను తండ్రే వచ్చి ఇస్తారు. ఇప్పుడైతే పరాయి రాజ్యంలో అందరూ దుఃఖితులుగా ఉన్నారు. ఇది స్వతంత్రత లభించేటువంటి పురుషోత్తమ సంగమయుగము. విదేశీ ప్రభుత్వం వెళ్ళిపోవడంతో మేము స్వతంత్రులుగా అయ్యాము అని వారు అంటారు. ఎప్పటివరకైతే పావనంగా అవ్వరో, అప్పటివరకూ స్వతంత్రులు అని అనరని ఇప్పుడు మీకు తెలుసు. అప్పుడు యమదూతల శిక్షలను అనుభవించాల్సి ఉంటుంది. పదవి కూడా భ్రష్టమైపోతుంది. తండ్రి ఇంటికి తీసుకువెళ్ళేందుకు వస్తారు. అక్కడ అందరూ స్వతంత్రులుగా ఉంటారు. మీరు అన్ని ధర్మాల వారికి అర్థం చేయించవచ్చు - మీరు ఆత్మ, ముక్తిధామం నుండి పాత్రను అభినయించేందుకు వచ్చారు. సుఖధామం నుండి మళ్ళీ దుఃఖధామంలోకి, తమోప్రధాన ప్రపంచంలోకి వచ్చేస్తారు. తండ్రి అంటారు - మీరు నా సంతానము, మీరేమైనా రావణుడి సంతానమా. నేను మీకు రాజ్యభాగ్యాన్ని ఇచ్చి వెళ్ళాను. మీరు మీ రాజ్యంలో ఎంత స్వతంత్రులుగా ఉండేవారు. ఇప్పుడు మళ్ళీ అక్కడకు వెళ్ళేందుకు పావనంగా అవ్వాలి. మీరు ఎంత ధనవంతులుగా అవుతారు. అక్కడైతే ధనం గురించి చింత అనేదే ఉండదు. పేదవారైనా కూడా ధనం గురించిన చింత ఉండదు. సుఖంగా ఉంటారు. చింత ఇక్కడ ఉంటుంది. ఇకపోతే రాజధానిలో నంబరువారుగా పదవులు ఉంటాయి. అందరూ సూర్యవంశీ రాజుల వలె ఏమైనా అవుతారా. ఎంత శ్రమిస్తే, అంతటి పదవి లభిస్తుంది. మీరు అన్ని ధర్మాలవారి సేవను చేస్తారు. విదేశీయులకు కూడా అర్థం చేయించాలి - మీరందరూ సోదరులు కదా. అందరూ శాంతిధామంలో ఉంటారు. ఇప్పుడు రావణ రాజ్యంలో ఉన్నారు. ఇప్పుడు ఇంటికి వెళ్ళే మార్గాన్ని మీకు తెలియజేస్తాము. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేయండి. భగవంతుడు అందరినీ విముక్తులుగా చేస్తారని కూడా అంటారు. కానీ వారు విముక్తులుగా ఎలా చేస్తారు అన్నది అర్థం చేసుకోరు. పిల్లలు ఎక్కడైనా తికమకపడిపోతే, బాబా - మమ్మల్ని విముక్తులుగా చేసి మన ఇంటికి తీసుకువెళ్ళండి అని అంటారు. ఒకప్పుడు మీరు పొగమంచులో అడవిలో చిక్కుకుపోయారు కదా. మార్గం తెలిసేది కాదు. అప్పుడు ముక్తిదాత లభించారు, మార్గాన్ని తెలియజేసారు. బాబా, మమ్మల్ని విముక్తులుగా చేయండి, మీరు పదండి, మేము కూడా మీ వెనుక వస్తాము అని అనంతమైన తండ్రితో కూడా అంటారు. ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ మార్గాన్ని తెలియజేయరు. ఎన్ని శాస్త్రాలను చదివేవారు, తీర్థ యాత్రలలో ఎదురుదెబ్బలు తినేవారు కానీ భగవంతుని గురించి తెలియకపోతే మరి ఎక్కడని వెతుకుతారు. వారు సర్వవ్యాపి అయితే వారిని ఎలా కలుస్తారు. ఎంతటి అజ్ఞాన అంధకారములో ఉన్నారు.

సర్వుల సద్గతిదాత ఒక్క తండ్రే, వారే వచ్చి పిల్లలైన మిమ్మల్ని అజ్ఞాన అంధకారము నుండి బయటకు తీస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి లభించారు కావున ఏ విషయము గురించి చింతించకూడదు. వారి మతముపై నడుస్తూ, అనంతమైన వివేకవంతులుగా అయి సంతోషముగా అందరి ఉద్ధరణ చేసేందుకు నిమిత్తులుగా అవ్వాలి.

2. యమదూతల శిక్షల నుండి రక్షించుకునేందుకు మరియు సత్యమైన స్వతంత్రతను పొందేందుకు పావనంగా తప్పకుండా అవ్వాలి. జ్ఞానం సంపాదనకు ఆధారము, దీనిని ధారణ చేసి ధనవంతులుగా అవ్వాలి.

వరదానము:- నాలెడ్జ్ యొక్క లైట్-మైట్ తో రాంగ్ ను రైట్ లోకి పరివర్తన చేసే జ్ఞానీ అత్మా భవ

నాలెడ్జ్ అనేది లైట్-మైట్ అని అంటారు. ఎక్కడైతే లైట్ ఉంటుందో అనగా - ఇది రాంగ్, ఇది రైట్, ఇది అంధకారము, ఇది ప్రకాశము, ఇది వ్యర్థము, ఇది సమర్థము అన్న ప్రకాశము ఉంటుందో, అప్పుడు తప్పు అని అర్థం చేసుకున్నవారు తప్పుడు కర్మలకు లేక సంకల్పాలకు వశీభూతులు కాలేరు. జ్ఞానీ ఆత్మ అనగా తెలివైనవారు, జ్ఞాన స్వరూపులు. ఇలా జరిగుండాల్సింది... అని వారు ఎప్పుడూ ఇలా అనలేరు, కానీ వారి వద్ద రాంగ్ ను రైట్ లోకి పరివర్తన చేసే శక్తి ఉంటుంది.

స్లోగన్:- ఎవరైతే సదా శుభ చింతకులుగా మరియు శుభ చింతనలో ఉంటారో, వారు వ్యర్థ చింతన నుండి విముక్తులవుతారు.